(3)

# సుడిగాలిలోని దీపం

రచన :
శ్రీమతి ఆర్. వసంత.

ఆ రోజు శనివారం ఉదయం 8 గం॥లు నుండి విశాఖపట్నం జన సమర్ధంగా వుంది. ఆఫీసుకు వెళ్ళేవారు ఫ్యాక్టరీలకు వెళ్ళేవారితో టౌన్ బస్సులో జన సమర్ధంగా వుంది.

రాధ దేవి తనయింటి పనులు పూర్తి చేసుకొని యింకో అర్ధ గంటలో బయిలు దేరడానికి సిద్దమౌతూవుండగా పనిమనిషి సీతాలు వచ్చి 'అమ్మా! రంగన్న మిమ్మల్ని చూడటానికి వచ్చాడు' అన్నది.

రాధాదేవి రూములోపల నుండి హాలులోనికి రాగానే రంగన్న 'నమస్కారమమ్మా!' అని రెండు చేతులతో నమస్కరిస్తూ స్వాగతం పలికాడు.

'రా రంగన్న కూర్చో' అని కుర్చీ చూపిస్తూ తాను ప్రక్కనున్న మరోకుర్చీలో కూర్చొన్నది. రంగన్న కూర్చొనది. రంగన్న కూర్చొనదానికి సందేహిస్తూ ప్రక్కనున్న తన కూతురిని చూపిస్తూ 'ఇది నా ఒక్కగానొక కూతురు గౌరి, పెట్రోలియం కంపెనీలో అబ్బాయి అటెండరుగా పనిచేస్తున్నాడు. పేరు శంకరం. ఇరువురికి బుధవారం నా యింటిలో పెండ్లి జరుగుతుంది తప్పక మీరు రావాలి' అని గౌరి చేతులతో మొదటి పత్రిక తాంబూలంపండ్ల తట్టలో వుంచి అందించాడు

రాధాదేవి లేచి పత్రిక తమలపాకు పండ్లు స్వీకరించి గౌరిని చూచింది. గౌరి అందాల బొమ్మలాగ గుండ్రటి ముఖం, వుంగరాల జడ, ఎర్రగా దేవతలాగవుంది గౌరి, రాధాదేవి కాళ్ళకు నమస్కరిస్తూ వుండగా ఆప్యాయతతో 'మనసున్న భర్తను పొంది చిలకా గోరింకల్లా వుంటూ సంసారాన్ని స్వర్గంతో సమానంగా మెలగాలి' అని లేవదీసి ఎందుకో తనకు తెలియకుండా, నిముషం గౌరిని కౌగలించుకొన్నది.

ఆ ఆనందంలో మెడలో వుండే మూడు సవరసల్ల బంగారు గొలుసుతీసి గౌరి మెడలో వేస్తూ 'అమ్మా గౌరి! నీపుట్టింటి నుండి పసుపు కుంకుమ కోసం యీ తల్లినీకు యిచ్చే కానుక' అన్నది.

గౌరి కూడా ఆనందంతో తనకు తెలియకుండా 'అమ్మా!' అని రాధాదేవిని కౌగలించుకొన్నది. రంగన్న తన యజమాని యింతటి ప్రేమానురాగాలు చూపుతున్నందులకు 'అమ్మా! మీలాంటి చల్లని మనసుగల తల్లి వుంటే నా చిన్నారి తల్లి పెండ్లి ఏ కొదవ లేకుండా జరుగుతుంది' అన్నాడు.

ఇంతలో సీతాలు కాఫీ తీసుకొని రాగా రాధాదేవి 'కూర్చో రంగన్న మీరు నా స్నేహితులు' అని బలవంతాన రంగన్నను, గౌరిని కూర్చొనబెట్టి వారికి కాఫి అందించింది, తాను కాఫీ కప్పు తీసుకొని కాఫీత్రాగుతూ 'రంగన్న డబ్బులేదని బాధపడకు, ఎంతడబ్బు కావాలో నన్ను అడుగు మొగమాట పడవద్దు గౌరి కల్యాణం స్వర్గలోకంలో జరిగినట్లు వైభవంగా ఘనంగా జరగాలి' అంటూ కాఫీత్రాగి ఖాళీ కప్పు టేబులు మీద వుంచింది.

రంగన్నకూడ 'అమ్మా! మీ మధ్యన యీ

బీదవాడు వుండడం నా అదృష్టం అమ్మగారు. నాకు ఏ కొదవ లేదు మీరు తప్పక పెండ్లికి రావాలి' అని బయలుదేరడానికి లేచారు.

గౌరి కూడ 'మీరు నా పెండ్లికి రాకుండా వుంటే నాకు ఏదో ఒక లోపంగా వుంటుంది. కావున తప్పక మీరు రావాలి' అన్నది

రాధాదేవి 'తప్పక వస్తానమ్మా! నేను వూరిలో వుంటే వస్తాను' అని వారిని యింటి గుమ్మందాకా వెళ్ళి సాగనంపి, హాలులోవచ్చి కుర్చీలో కూర్చొని పసుపుగా, తాంబూలము పండ్ల మధ్యవుండే పెండ్లి పత్రికను చాలా నిముషాలు చూస్తూ వుండిపోయింది.

ఇంతలో డ్రైవరు వచ్చి 'అమ్మగారు! కారు తెచ్చాను, ఆఫీసుకు బయలుదేరు తారా?' అని సందేహిస్తూ అడుగగా-


రాధాదేవి యీలోకానికి వచ్చి 'హు... ఇదిగో వస్తున్నాను లోపలవుండే ఫైల్సు కారులో వుంచు' అని లోనికివెళ్ళి ఐదు నిముషాల్లో ముస్తాబై వచ్చి కారులో కూర్చొన్నది.


కారు బయలుదేరింది. రాధాదేవికి మనసు పరిపరి విధాలుగా ఎక్కడకో పోసాగింది. గతమంతా గుర్తుకురాసాగింది.

♦ ♦ ♦

అది ఒక చిన్న పల్లెటూరు 10, 15 యిండ్లు, గొప్పవారి యిండ్లు పల్లెటూరి వాతావరణం చూడముచ్చటగా చుట్టూ ఎత్తైన కొండలు వాటి మధ్యన పంటపొలాలు కళకళలాడుతూ పచ్చని భూమిలాగ వుంది.

రాధాదేవి దశరధరావు ఆ గ్రామంలో పెద్ద పేరు పొందిన రైతు. చాలావరకు పంటపొలాలు అతనివి. ఆ గ్రామంలో అతనికి మంచిపేరు వుంది, రాధాదేవి బి.ఏ చదువు పూర్తి చేసుకొని



మోటారు మరియు పంపు సామగ్రి


బెల్టుతో నడుపబడిన పంపు

ధనావారు తయారుచేయు
వస్తువులను కొని
DHANA
తృప్తి పొందండి
పలువరుసలలో
లభించుచున్నవి

ధనా ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్
జమీన్ ఊత్తుకుళి
పొల్లాచి - 642 004.
(దక్షిణ ఇండియా)

స్వంత గ్రామానికి వచ్చినది. పనులు ఏమిలే నందు వలన ప్రతిరోజు సాయంకాలము చల్లని గాలికోసం పంటపొలాల మీద విహరిస్తూ కొండల యందలి దృశ్యాలను చూచుకొంటూ ఆనందించసాగింది.

ఇలాగ ఒక నెలరోజులు గడిచింది. ఒకరోజు సాయంకాలము రాధాదేవి తన అలవాటు ప్రకారము పొలాలమీద వెళ్ళుతూ, ఆనందించుకొంటూ, చల్లని పైరుగాలి పీల్చుకొంటూ వస్తూవుండగా 'ఏమండి! మిమ్మల్నే' అని వెనక నుండి వినబడసాగింది.

రాధాదేవి ఆశ్చర్యంగా తిరిగి చూడ ఎత్తుగా వరిపంట కనబడుతుందే కాని, మనుష్యులు ఎవరు కనిపించలేదు. ఎందుకైనా మంచిదని రెండు అడుగులు ప్రారంభించింది.


ఇంతలో పంటపొలాలు లోపలనుండి 'ఏమండి! ఆగండి' అని గబగబ గట్టుమీద ఎక్కి రాధాదేవి దగ్గరకు వచ్చి-

'మీరు దశరథరావుగారి కుమార్తె అని విన్నాను. ప్రతిరోజు మీరు యీ పైరు గాలి కోసం సాయంకాల సమయంలో రావడం చూస్తూవున్నాను. ఎందుకో మీతో మాట్లాడాలని, అనుకుంటూనేగాని సమయం దొరకడం లేదు. యీ రోజు దొరికింది. మీతో ఒక విషయం చెప్పాలని వుంది...' అని చెప్పడానికి సందేహించాడు.

రాధాదేవి 'హు! చెప్పండి యింత దూరం వచ్చి సంకోచిస్తారెందుకు' అన్నది.

'నాపేరు రవి, బి.యస్.సి. అగ్రికల్చర్‌లో పట్టా పుచ్చుకొన్నాను. నా భూములను స్వయంగానే సాగు చేసుకొంటున్నాను. మీ తండ్రిగారి వలె ఎక్కువ భూములు నా తండ్రిగారికి లేదు. ఉన్న భూముల్లోనే బంగారం పండించుకోవాలని నా ఆశ. ఎందుకో మిమ్మల్ని చూచినప్పటి

చిరకాల మన్నిక - అతి ప్రకాశవంతమైనది - నవీన పనితనము!




నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు,
శిల్పమునకు ప్రసిద్ధి చెందినది
అన్ని విధములైన కలర్ కమలములూ
మా వద్ద దొరుకును.
మా వజ్రములకు గ్యారంటి ఇవ్వబడును.

: వివరములకు :

Phone No.: 27468

**Novel Diamond Works**

WEST RANI STREET, :: TIRUCHIRAPALLI - 620 008.

నుండి మీతో మాట్లాడలని, మిమ్మల్నే పెండ్లి చేసుకోని, నాజీవితం సుఖమయం చేసుకోవాలని నా ఆశ ' అని అంటూ ఆపి ఆమె ముఖ భావాన్ని చూచి మిగత మాటలు చెప్పలేక పోయాడు.

రాధాదేవి కొంత కోపంతో ' చూడండి రవి గారు! ఈ ప్రేమ పెండ్లిండ్లునాకు అంతగా నమ్మకం లేదు, మీరు నాకన్న బాగా చదువుకొన్న వారు మాలాంటి వారికి అన్నంపెట్టే వ్యవసాయాన్ని చదివి పట్టాపుచ్చుకొన్న వారు. పెద్దలు నిర్ణయించిన వారిని పెండ్లాడి వారి నీడలో దాంపత్య జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని నాకోరిక, కావున మీ తల్లితండ్రుల అనుమతో మా అమ్మానాన్న వారి ఆశీర్వాదం పొందండి అదే మంచి పని ' అన్నది.

ఆమాటలకు రవి సంతోషంతో ' చాలు రాధా దేవిగారు అంతటి అభయం యిచ్చారంటే యిక మన పెండ్లి అయినట్లే, ఇంత అదృష్టం నాకు కలుగుతూవుంటే నాకింకేమి కావాలి రేపే మా అమ్మానాన్నా వారి అనుమతితో మీ యింటికి పంపిస్తాను. వస్తాను. అపతల పైరుకు నీరు పెట్టాలి ' అని ఆనందంతో వెళ్ళాడు.

రవి అందంగా సన్నగా వున్నాడు బుద్ది మంతుడని, గుణ వంతుడని యిట్టే ఎవరైనా గ్రహించవచ్చును. ఉంగరాల జుత్తు ఎత్తుగా ఎర్రగా వున్నాడు ఎందుకో రాధాదేవికి కూడ మనసులోనే తలంచుకుంటూ యింటికి వెళ్ళింది.

రాధాదేవికి ప్రేమ పెండ్లిండ్లు అంటే నమ్మకంలేదు. ఎందలకంటే ప్రేమించుకొన్న వారి జీవితాలు తుదకు దుఃఖమయంగానే ముగుస్తుండే కాని వారి జీవితాలు, ఆనందంగా, కళకళలాడుతూ స్వర్గంలాగ వుండేదికాదు. అందువలన ప్రేమించి పెండ్లి చేసుకోవాని కన్న, పెండ్లి చేసుకొని, అటు తర్వాత భర్తను ప్రేమించి యిరువురు అర్ధంచేసుకొని సంసారాన్ని నిత్య కల్యాణం పచ్చతోరణాలుగా వుంచుకోవాలని రాధాదేవి కోరిక, రాధాదేవి ఆరోజు రాత్రి భోజనంచేసి మంచం మీద పడుకొన్నది. ఎందుకో నిద్ర రావడంలేదు. మంచం మీద అటుయిటు వడుకొని దొర్లుతూవుండే కాని, ఎల్లప్పుడూ తన కండ్లు ఎదుట రవి స్వరూపమే మెదలుతూవుంది. రాత్రి 11 గంటలు అయింది, 12 గంటలు, 1 గంట 1-45 గంటలు అయింది, కాని రాదాదేవికి నిద్రరాకుండా వుంది. ఇంత ఎక్కువసేపు నిద్ర మేల్కొంటే ఆరోగ్యం బాగుండదని మనసును కట్టి ఏ అలోచనలు రానివ్వకుండా బలవంతాం కండ్లు మూసుకొని నిదురపోసాగింది...

' అమ్మగారు! ఆపీసుకు వచ్చాము ' అని కారు డోరు తెరచి డ్రైవరు అంటూవుంటే, రాదాదేవి యీలోకానికివచ్చి ' హు, హూ ' అని కారు దిగి ఆపీసులోనికి వెళ్ళసాగింది.

(ఇంకావుంది.)

Phone: 22465

మా తయారింపులు :—

- డాక్టర్, - ఏర్ కూల్,
- గోల్డ్ విన్, - లైఫ్,
- టిప్ టాప్, - విలెట్.

Regd No. 306682

టర్కీ నిట్టింగ్స్

లక్ష్మినగర్, తిరుపూర్ - 2.